మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

సామాన్యుల కోసం పని చేసిన మహోన్నతుడు కాళోజీ

నా గొడవ ప్రజల గుండెల్లో నిలిచిపోయింది.. కాళోజీ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 09 ప్రభాతవార్త : తన రచనల ద్వారా ప్రజలలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని తీసుకురావడమే కాకుండా, స్వాతంత్రోద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, సామాన్య ప్రజల కోసం పని చేసిన మహావ్యక్తి కాళోజీ నారాయణరావు అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవ కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఆమె ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణరావు ఒక రచయితగానే కాకుండా, రాజకీయ వేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలంగాణ ఉద్యమకారుడుగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఆయన రచించిన నా గొడవ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిందని,సామాన్యుడే నా దేవుడు అనే నినాదం ఆయనదని పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిదన్న స్ఫూర్తితో జీవితమంతా తెలంగాణకు అంకితం చేశారని కొనియాడారు. అలాంటి మహనీయుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డిఆర్ఓ రవికుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్‌గౌడ్, డిఆర్‌డిఓ నరసింహులు, జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం, ఇతర జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉద్యమమే ఊపిరి ప్రజా కవి కాళోజీ

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజా కవి కాళోజి నారాయణరావు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత అని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. కాళోజీ నారాయణరావు 110వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో కాళోజి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అన్యాయాన్ని ఎదిరించడం, ప్రశ్నించడమే కాళోజీ నారాయణరావు నిజమైన నివాళులు అని చెప్పారు. నిజాం నవాబు నిరంకుశానికి వ్యతిరేకంగా సామాన్య మానవునికి సైతం అర్థం అయ్యే రితీలో ఎన్నో కవిత్వాలు రాసి ప్రజల్లో చైతన్యం నింపిన వ్యక్తి అని కొనియాడారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, మార్కెట్ యార్డు చైర్మన్ బి.శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

కాళోజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 09 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి జిల్లా అధికారులతో కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం (85) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్‌కు అధికారులకు సమర్పించారు. వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, రెవెన్యూ, భూముల సమస్యలు, పెన్షన్లు, ఇతర ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయి ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కారం జాప్యం చేయవద్దని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. జిల్లా సాయితో పాటు, మండల, డివిజన్‌లలో సైతం ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ 5 సంవత్సరాలలోపు పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా అధికార,మండల ప్రత్యేక అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, డిఆర్‌డిఓ నరసింహులు, ఆర్డీఓ నవీన్, కలెక్టరేట్ ఏఓ శంకర్, జిల్లా అధికారులు ఉన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

అవినీతి అక్రమాలన్నీ బయటపెడతా..

మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

149 సర్వే నంబర్లు

ఆర్‌అండ్‌బికి చెందిన 22 గుంటలూ కబ్జా

దవాఖానాకు రోడ్డు మీరు ఇవ్వడం ఏంది

గాంధీ ట్రస్టు భూముల్లో

మూడెకరాల జాగా ఇప్పిస్తా దవాఖానా కట్టిస్తావా..

మీడియా సమావేశంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి

సవాల్ విసిరిన ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల,సెప్టెంబరు 09 ప్రభాతవార్త : గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ సమయంలో జడ్చర్ల నియోజకవర్గంలో జరిగిన అన్ని అవినీతి అక్రమ దందాలను బయటపెడతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. జడ్చర్లలోని సర్వే నంబర్ 149లో ఉన్న భూములను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి బంధువులు, అనుచరుల పేరిట భూకబ్జాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ సర్వే నంబర్‌లోని భూములతో పాటుగా అక్కడే ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డుకు చెందిన 22 గుంటల భూమిని కూడా అక్రమంగా తమ పేరిట రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. ఈ కబ్జాలకు సంబంధించిన అధికారిక ఆధారాలను ఆయన సోమవారం మీడియా ప్రతి నిధులకు అందించారు. జడ్చర్ల ప్రభుత్వాసుపత్రి నిర్మించిన సర్వే నంబర్ 149లో లక్ష్మారెడ్డి ఆయన అనుచరులు, బంధువులు కబ్జాలకు పాల్పడ్డారని గతంలో అనిరుధ్‌రెడ్డి ఆరోపించగా, ఆయన చేసిన ఆరోపణలను నిరూపించాలని లక్ష్మారెడ్డి సవాల్ చేశారు. ఈ సవాల్‌కు స్పందించిన అనిరుధ్‌రెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మారెడ్డి వర్గీయుల భూ ఆక్రమణలకు సంబంధించిన అధికారిక ఆధార పత్రాలను ప్రదర్శించారు. సర్వే నంబర్ 149లో 7.33 ఎకరాల భూమి ఉండగా అందులో 3 ఎకరాల భూమిని 1988లో మత్స్యేంద్రనాథ్ అనే మాజీ మిలటరీ ఉద్యోగికి పట్టాగా ఇచ్చారని అనిరుధ్ చెప్పారు. ఈ 3 ఎకరాల్లో 22 గుంటల భూమి కల్వకుర్తి రోడ్డులో కలిసిందని తెలిపారు. ఈ 22 గుంటలు పోను మిగిలిన భూమిని మాత్రమే మత్స్యేంద్రనాథ్ నుంచి కొనుగోలు చేయాల్సి ఉండగా రోడ్డు కోసం ప్రభుత్వం తీసుకున్న 22 గుంటల భూమిని కూడా అక్రమంగా రిజిస్టర్ చేసుకున్నారని వివరించారు. సర్వే నంబర్ 149లో మిగిలిన భూమిలో ప్రభుత్వాసుపత్రి కోసం సరెండర్ చేసిన భూమిని కూడా ప్లాట్లుగా చేసి రిజిస్టర్ చేసుకున్నారని చెఎప్పారు. వ్యవసాయ పొలంలో నాలా కన్వెన్షన్ లేకుండా ప్లాట్లు ఎలా చేస్తారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. వారి రిజిస్టర్‌పత్రాల్లో ఆసుపత్రికి వెళ్లే 33 అడుగుల రోడ్డు ఒకవైపు ఉందని చూపిస్తూ, వాస్తవంలో మాత్రం ఎక్కడా రోడ్డును వదలకుండా మొత్తం భూమికి ప్రహరీ గోడలను నిర్మించుకున్నారని అనిరుధ్ విమర్శించారు. ఇదే సర్వే నంబర్‌లో దళితులకు కేటాయించిన భూములను కూడా ఎలాంటి పరిహారం ఇవ్వకుండా లక్ష్మారెడ్డి లాగేసుకున్నారని ఆరోపించారు. దీనికి సంబంధించిన బాధితురాలు మాట్లాడుతూ తమకు డబ్బు ఇవ్వకుండా బెదిరించి తమతో బలవంతంగా సంతకాలు చేయించారని రోదించారు. ఇదే సర్వే నంబర్‌లో 1.10 ఎకరాల భూమిని లక్ష్మారెడ్డి మేనల్లుడి ఇంట్లో పని చేసే శివయ్య అనే వ్యక్తి పేరిట రికార్డుల్లోకి ఎక్కించారని ఆరోపించారు. ఈ ఆసుపత్రి నిర్మాణానికి మున్సిపాలిటీ, ఇరిగేషన్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు కూడా తీసుకోలేదని వివరించారు. ఇరిగేషన్ శాఖ ఇఇ కృష్ణమోహన్ ఎమ్మెల్యే అనిరుధ్‌డ్డి చెప్పిన మాట వాస్తవమేనని ధృవీకరించారు. తమ భూ కబ్జాలను నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాసి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరతానని లక్ష్మారెడ్డి సవాల్ చేశారని, ఆయన సవాల్‌కు ప్రతి సవాల్‌గానే తాను లక్ష్మారెడ్డి భూకబ్జాలకు చెందిన ఆధారాలను మీడియా ప్రతినిధుల ముందు పెడుతున్నానని చెప్పారు. అయితే తాను చేసిన ఆరోపణలను తాను నిరూపించినప్పటికి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రాకూడదని అన్నారు. కాగా తాను ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రి భూములకు చెందిన సర్వే నంబర్ 149 గురించి మాత్రమే మాట్లాడానని, భవిష్యత్‌లో లక్ష్మారెడ్డి ఆయన అనుచరులు చేసిన అన్ని అక్రమాలను బయట పెడతానని అనిరుధ్‌రెడ్డి ప్రకటించారు. లక్ష్మారెడ్డి విసిరిన సవాల్ మేరకు తాను సిగ్నల్‌గడ్డ వద్ద ప్రస్తుత తహసిల్దార్ కార్యాలయం క్యాంపు కార్యాలయం అంతా కలిపి మూడు ఎకరాల జాగా ఇస్తానని కొత్త దవాఖాన నిర్మించి ఇస్తాడా అంటూ సవాల్ విసిరారు. అదే విధంగా పట్టణం నడిబొడ్డున గాంధీ ట్రస్టు భూముల్లో కూడా మూడెకరాల స్థలం ఉందని తాను ఒప్పిస్తానని అక్కడైనా సరే కొత్త దవాఖాన బిల్డింగ్ కట్టడానికి సిద్ధమా అంటూ ప్రతి సవాల్ విసిరారు. అదేవిధంగా పట్టణం నడిబొడ్డున గాంధీ ట్రస్టు భూముల్లో కూడా మూడెకరాల స్థలం ఉందని తాను ఒప్పిస్తానని అక్కడైనా సరే కొత్త దవాఖాన భవనం కట్టడానికి సిద్ధమా అంటూ ప్రతి సవాల్ విసిరారు. తాను తప్పు చేయనని తప్పు చేసిన వాళ్లని వదిలిపెట్టనని చెప్పారు. అవినీతి అక్రమాలకు పాల్పడితే తన సొంత అన్ననైనా సరే తన ఇంటి గడప తొక్కనివ్వనని ఘాటుగా స్పందించారు.

దేశ హితమే బిజేపీ అభిమతం

- కాంగ్రెస్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మారుస్తుంది..
- హైడ్రా పేరుతో హల్చల్..2లక్షల ఉద్యోగాలు మోసం..
- వరదసాయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- కేంద్రం రూ.3600కోట్లు ఇచ్చేందుకు హామీ
- సభ్యత్వాల నమోదులో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త : భారతదేశ హితమే బీజేపీ అభిమతమని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ పునరుద్ఘాటించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డితో కలిసి సభ్యత్వాల నమోదును ఆమె ప్రారంభించారు. పలువురు కార్యకర్తలకు డిజిటల్ సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండ్రోజులు జిల్లా కేంద్రంలోన సభ్యత్వాలు నమోదు చేసుకోవాలని, వచ్చే నెల1నుంచి రెండో దశ సభ్యత్వాల నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ దేశంలో అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న బీజేపీని మరింత బలపర్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ తెలంగాణను మోసం చేసిందని, బీఆర్ఎస్ మోసం చేసిందని కాంగ్రెస్ గెలిపిస్తే ఇప్పుడు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. 2లక్షల ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందని, హైప్ క్రియేట్ చేయడం తప్పా చేసిందేమి లేదన్నారు. హైడ్రా పేరుతో హల్చల్ చేస్తూ ప్రజల దృష్టిని మరల్చుతున్నారని దుయ్యబట్టారు. వరద నష్ట పరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని,చాలాచోట్ల ఇండ్లు కూలి పోయాయని, ఉమ్మడి పాలమూరు అన్ని రకాలుగా నష్టపోయిందన్నారు.రాష్ట్రంలో వరదలను దృష్టిలో ఉంచుకొని కేంద్రం రూ.3600కోట్ల భారీ సాయం ఇచ్చేందుకు ముందుకువచ్చిందన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి నష్టం వివరాలు కేంద్రానికి పంపాలన్నారు. ఇప్పటికే రైతుబంధు కూడా ఇవ్వలేదని, వెంటనే పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక యుద్ధంలా మెంబర్‌షిప్ పూర్తి చేయాలని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి సభ్యత్వాలు పెంచాలని తెలిపారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ డీకే అరుణతో డిజిటల్ సభ్యత్వం పొందుతున్న సాహితీరెడ్డి

నార్లాపూర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

-సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:పాలమూరు - రంగాపూర్ రెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన నార్లపూర్ రిజర్వాయర్‌లో ముంపుకు గురై భూమి ఇండ్లు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డిని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. ఎర్రమంజిల్‌లోని జల సౌధలో నిర్వాసితులతో ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసి వారి సమస్యలను జూపల్లి వివరించారు. బోడబండతాండ గ్రామ పంచాయతీ పరిధిలోని సున్నపుతాండ, దుల్యనాయక్ తండా, అంజనగిరితండా, వడ్డె గుడిసె గ్రామాలకు చెందిన 117 మంది నిర్వాసితులకు జీవో నెం.123 ప్రకారం కాకుండా జీవో నెం.120 ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. వేర్వురు జీవోలతో పరిహారం చెల్లించడం నిర్వాసితులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ అటవీ భూముల్లో ఉన్న ఎల్లూర్, నార్లాపూర్ గ్రామాల నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించినప్పటికి వారికి పరిహారం చెల్లించలేదని, పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నార్లాపూర్ జలాశయ నిర్వాసితులకు ఎల్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.622, 623లో ఆర్‌అండ్ ప్యాకేజీలో భాగంగా కాలనీ ఏర్పాటు చేయడానికి గతంలో నోటీపై చేయగా గత ప్రభుత్వం వీరికి సర్వే నెం.371-376కి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కాలనీని మార్చారని, అయితే దీన్ని గతంలో మాదిరిగానే సర్వే నెం.622,623 కు ఆర్‌అండ్ ప్యాకేజీని మార్చాలని కోరారు. బోడబండాతండాలో ఇంకా మిగిలిన ఉన్న కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలించి ఇతర నిర్వాసితుల మాదిరిగానే వీరికి పునరావస ప్యాకేజీని వర్తింపజేయాలన్నారు. బొల్లారం అటవీ భూముల్లో నివాసం ఉంటున్న శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు అక్కడే ఇళ్ల స్థలాల హక్కులు

- మిగతా2లో..

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కలిసి వినతి పత్రం అందజేస్తున్న జూపల్లి కృష్ణారావు

సోషల్ వెల్ఫేర్ భవనానికి తాళం..

- మూడు గంటల పాటు ఉపాధ్యాయులు బయటే..
- అద్దె చెల్లించనందుకు యజమాని నిర్వాకం
- ఇప్పటికే పార్ట్ టైం ఉపాధ్యాయుల తొలగింపు..
- అద్దె భవనాల్లో కళాశాలల నిర్వహణతో మరో సమస్య

తాళం వేయడంతో గేటు బయట కూర్చున్న గురుకులాలలో పనిచేస్తున్న సిబ్బంది

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : ఉపాధ్యాయులంతా బయటే ఉండాలి.. విద్యార్థులకే లోపలికి అనుమతి.. అంటూ కళాశాల భవనానికి యజమాని తాళం వేసిన ఘటన వనపర్తి జిల్లాలో చోటుచేసుకున్నది. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రభుత్వ వ్యవహార శైలి రోజుకో తీరులా మలుపు తిరుగుతున్నది. కొన్నేండ్లుగా పనిచేస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయులను ఇప్పటికే తొలగించిన సంగతి తెలిసిందే. ఆ సమస్య సద్దుమణిగేలోపే కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అద్దె భవనాలకు సంబంధించిన కిరాయిలను ఇవ్వకపోవడంతో యజమానులు తాళాలు వేసుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చింది. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నాగవరం శివారులో ఉన్న పెద్దమందడి సోషల్ వెల్ఫేర్ కళాశాలల భవనాలను యజమాని తాళం వేశారు. భవనంలో ఉన్న విద్యార్థులు మినహాయిస్తూ అధ్యాపకులందరూ బయట ఉండాలని అద్దె యజమాని సూచించారు. ఈ మేరకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, కళాశాల, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందిని మూడు గంటలపాటు బయటనే ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పటివరకు తొమ్మిది నెలలు కావస్తున్న రూ.70లక్షల వరకు అద్దె భవనాల కిరాయి పెండింగ్‌లో ఉందని యాజమాని వాపోయారు. అద్దె భవనాల అద్దె 8 నెలల నుంచి పెండింగ్ ఉంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు స్పందించి యజమానులకు అద్దె చెల్లిస్తామని యజమానికి చెప్పి సమస్యను సమస్య సదుమనిగింది.

కాళోజీ రచనల ద్వారా ప్రజలలో చైతన్యం...!

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: కాలాన్ని ఆయుధంగా మార్చి తన రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 110 వ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసిన గొప్ప వ్యక్తి, అని, కాళోజి జయంతిని తెలంగాణ భాష, ప్రజల అవసరాల కోసం పాటుపడిన వ్యక్తి అని తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తిని నింపారని అన్నారు. కాళోజీ స్ఫూర్తి తెలంగాణ సాంస్కృతిక ఉద్యమా నికి మార్గదర్శకమని పేర్కొన్నారు. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశాని ది, అని నినదించిన కాళోజీ జీవితం తెలంగాణ భాషా, సాహిత్య సేవా దిశగా సాగిందన్నారు. కాళోజినీ స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగా రావు, ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాళోజి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్

వేతనం ఇవ్వలేదని కార్మికుడు ఆత్మహత్యాయత్నం

బిజినేపల్లి,సెప్టెంబరు 09 ప్రభాతవార్త : అల్లీపూర్ గ్రామ పంచాయతీలో అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుడు సూరంపల్లి బాలపీరు (57) సోమవారం ఆత్మహత్యా యత్నా నికి పాల్పడ్డాడు. గ్రామ స్తులు తెలిపిన వివరాల మేరకు అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుడిగా బాలపీరు కొన్ని నెలలు గా విధులు నిర్వర్తిస్తు న్నాడు. ఏడు నెలలుగా వేతనం రాక తీవ్ర ఇబ్బందులకు గురై జీతం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శిని కోరాడు. వేతనం ఇవ్వకపోవడంతో రెండు నెలల క్రితం విధులకు హాజరు కావడం లేదు. ఈ క్రమంలో తోటి కార్మికులందరికి సోమవారం వేతనాలు అందించడంతో తనకు మాత్రం వేతనం ఇవ్వకపోవడంపై మనస్థాపానికి గురైన బాలపీరు పంచాయతీ కార్యాలయంలో తనకు వేతనం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శి ముందే పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం చేశాడు. తోటి కార్మికులు వెంటనే నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. బాధితుడికి భార్య బుచ్చమ్మ,కొడుకు, కూతురు ఉన్నారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య ఉద్యోగుల జీతాల సమస్యను వెంటనే పరిష్కరించి, పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతున్న పారిశుద్ధ్య కార్మికుడు సూరంపల్లి బాలపీరు

ఊరచెర్వు మరమ్మతులు వెంటనే చేపట్టండి

ఇంజినీర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

భూత్పూర్, సెప్టెంబర్9, ప్రభాతవార్త: భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ఊరచెర్వు స్లూయీస్ రంధ్రాల వద్ద దెబ్బతిన్న చెర్వుకట్టకు తక్షణం మరమ్మత్తు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజ యేంద్ర బోయి సంబంధిత నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణం గా ఊరచెర్వు స్లూయీస్ వద్ద చెర్వుకట్ట దెబ్బదిని గండి ఏర్పడగా నీరు వృథా వెళ్తున్న విషయం తెల్సుకున్న కలెక్టర్ విజయేంద్ర బోయి సోమవారం భూత్పూర్ పట్టణంలో ఉన్న ఊరచెర్వును సందర్శించారు. దెబ్బదిన్న చెర్వుకట్ట ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. చెర్వు నీటిమట్టం పెరిగినందు వల్ల స్లూయీస్ వద్ద చెర్వుకట్ట దెబ్బతిన్నట్లు గ్రహించిన కలెక్టర్ స్లూయీస్ వద్ద ఏర్పడిన రంధ్రాలకు వెంటనే శాశ్వత మరమ్మత్తు పనులు చేపట్టాలని సంబంధిత ఇరిగేషన్‌శాఖ ఇంజినీర్లను ఆదేశించారు. మరమ్మత్తు పనులకు తక్షణం అంచనాలను తయారుచేసి పంపించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ తహశీల్దార్ రాజు, ఎంపిడీఓ ప్రభాకరచారి, ఇరిగేష్ డిప్యూటీ ఇంజినీర్ దయానంద్, డీఈ అబు సిద్ధిఖీ, అసిస్టెంట్ ఇంజినీర్ సురేష్, భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి ఉన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ రాజయ్య, సీఐ ఆదిరెడ్డితో కలిసి నాగసాల చెరువు పరిశీలన

చెరువును పరిశీలిస్తున్న కమిషనర్ , సీఐ

జడ్చర్ల, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త : వినాయక నిమజ్జనం ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ సొంటె రాజయ్య కోరారు. నవరాత్రి ఉత్సవాల అనంతరం వినాయకుడి నిమజ్జనం సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నాగసాల చెరువును సీఐ ఆదిరెడ్డితో కలిసి పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంతరాలు జరగకుండా ప్రశాంతంగా పూర్తయ్యేలా ఉత్సవ కమిటీ సభ్యులు, వీహెచ్‌పీ సభ్యులు సహకరించాలని కోరారు. నిమజ్జనానికి పకడ్బందీగా బందోబస్తు నిర్వహించనున్నట్లు సీఐ తెలిపారు. చెరువు వద్ద నిమజ్జనం ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. పోలీస్ శాఖ తరఫున అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

విఘ్నాలు తొలగాలి

పూజలు నిర్వహించిన జోన్ 7 డిఐజి ఎల్.ఎస్.చౌహాన్

పూజలు నిర్వహిస్తున్న డిఐజి ఎల్ఎస్ చౌహాన్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 09 ప్రభాతవార్త : వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని మహా గణపతిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు జోగులాంబ జోన్ 7 డిఐజి ఎల్.ఎస్ చౌహాన్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీసు సురక్షా వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లాపరిధిలోని ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. పూజాకార్యక్రమంలో ఎస్పీజానకి, అదనపు ఎస్పీరాములు, ఎఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, డిసిఆర్‌బి డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ సేన అవిర్భావ దినోత్సవం

అవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

వెల్దండ, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సేవా లాల్ సేన అవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గిరిజన నాయకులతో కలిసి సేవా లాల్ సేన జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధించుకునేందుకు కృషి చేస్తామన్నా రు. గిరిజనుల అభివృద్ధి కోసం సేవా లాల్ సేన ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పర్వత్‌రెడ్డి, మేనేజర్ దేవేందర్ పవర్, ఏఈఓ డాక్యానాయక్, గోపాల్‌నాయక్, హన్మంతునాయక్, పుల్లయ్య, కాడూరాం, వెంకట య్య ముదిరాజ్, సజ్యానాయక్, రమేష్‌నాయక్, జయరాంనాయక్, రఘునాయక్, రాహుల్‌నా యక్, శ్రీనునాయక్, లాలునాయక్, భీమానాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన సన్మానం

కొత్తకోట సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మదనాపూర్ మండలం శంకరమ్మ పేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జలంధర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నారాయణలు బదిలీపై వేరే చోటకు వెళ్తున్న సందర్భంగా స్థానిక గ్రామస్తులు వీడ్కోలు సమాధానం ఏర్పాటు చేశారు. అనంతరం వారిని శాలువా పూలమాలతో గనంగా సన్మానించారు. పాఠశాలలో విద్యార్థులకు మంచి బోధన చేవారని అలాగే గ్రామ అభివృద్ధి లో కార్యదర్శి కూడా భాగస్వామ్యం అయినందుకు వారి సేవలను కొనియాడుతూ గ్రామానికి మంచి సేవలు అందించిన గ్రామ కార్యదర్శికి, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పి కృష్ణయ్య, శ్రావణ్ , కృష్ణ, మాజీ సర్పంచ్ పద్మమ్మ, ఉప సర్పంచ్ కృష్ణయ్య, గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి:ఎమ్మెల్యే

మక్తల్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త : మక్తల్ ప్రాంతంలోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ అద్భుతంగా తమ నైపుణ్యాన్ని కనబరుస్తున్నారని, ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మక్తల్ మిని స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఖేలో ఇండియా రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలు సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో క్రీడాకారులకు ఎప్పటికి తన ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తున్న విశ్రాంత పిఈటి బి. గోపాలంను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో మరింతగా రాణించాలని కోరారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను శాలువాతో ఘనంగా సన్మానించారు.

నార్లాపూర్ నిర్వాసితుల
సమస్యలు పరిష్కరించండి

మొదటి పేజీ తరువాయి భాగం..

కల్పించాలని, అటవీ శాఖకు ప్రత్యా మ్నాయంగా వేరే చోట భూమి కేటాయించేలా చూడాలని కోరారు. ముంపు గ్రామాల ప్రజలు అధైర్యపడవద్దని, నిర్వాసితులకు ప్రభుత్వ పరంగా అందిచాల్సిన సహాయాన్ని త్వరగా అందించే విధంగా తన వంతు కృషి చేస్తానని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నీటి పారుదల శాఖ స్పెషల్ సెక్రటరీ పాటిల్ ప్రశాంత్ జీవన్‌ను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన వారిలో మాజీ జెడ్పీటీస హన్మంతునాయక్, మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ రఘుపతిరావు, మాజీ ఎంపీటీసీ రామన్‌గౌడ్, మాజీ సర్పంచ్ రామునాయక్, మాజీ ఎంపీటీసీ నక్క వెంకటస్వామి, బాలయ్యస్వామి, వెంకటస్వామి, బచ్చిరెడ్డి, సీతారంనాయక్ తదితరులు ఉన్నారు.

నీరు ఇలా.. లోపలికి పోయేదెలా..!

అధ్వాన్నంగా మోడల్ స్కూల్ విద్యార్థుల పరిస్థితి.. నీటిలో నడుచుకుంటూ స్కూలుకు పోవాల్సిందే

గేటుకు ఎదురంగా నీరు నిల్వ ఉండడం

పెబ్బేరు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : పెబ్బేరు మండలంలోని నేషనల్ హైవేలో మోడల్ స్కూల్ ఉంది స్కూల్ ఆవరణలో మెయిన్ గేట్ దగ్గర నీరు నిల్వ ఉండడం వలన విద్యార్థులు లోపలికి పోవడానికి ఇబ్బందిగా మారింది, స్కూల్లో హాస్టల్ ప్రక్కల కూడా నిరు నిల్వ చేరి దోమలు ఎక్కువ అయ్యి విద్యార్థులకు ఈ మధ్యకాలంలో జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్కూల్ ఆవరణలో నీరు చేరకుండా పిచ్చి మొక్కలను తీసేసి స్కూల్ ఆవరణని నీటిగా ఉంచాలని దోమలు రాకుండా రోడ్డు ఎత్తు ఉండడం వలన కాంపౌండ్ డౌన్ ఉన్నందున ఇలా నీళ్లు నిలువ ఉంటుందని నేను బయటికి పంపడానికి కాంపౌండ్ బేటా కేబుల్స్ ఉన్నందువలన ఈ ఇబ్బంది ఏర్పడుతుందని అధికారులు తెలిపారు.

ప్రిన్సిపల్ ఫాతీమా వివరణ

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఫోన్‌లో సంప్రదించాక విద్యాధికారికి, మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేశానని త్వరలో దాంట్లో నీరు చేరకుండా చూస్తామని చెప్పినట్టు వారు తెలియజేశారు.

మున్సిపల్ కమిషనర్ వివరణ

పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషును ఫోన్లో వివరణ అడగగా రోడ్డు ఎత్తు ఉండడం వల్ల కాంపౌండ్ డౌన్ ఉన్నందువల్ల ఇలా నీళ్లు వచ్చేది ఇంట్లో ఉండడం జరుగుతుందని దీన్ని బయటకు తరలించాలంటే కాంపౌండ్ బేటా బిఎస్ఎన్ఎల్ కేబుల్స్ ఉండడం వల్ల ఈ ఇబ్బంది ఏర్పడిందని తెలిపారు.

ఎంఈఓ జయరాములు వివరణ

పెబ్బేరు విద్యాధికారి జయరాములు ఫోన్లో సంప్రదించగా త్వరలో కాంపౌండ్‌లకు నీరు చేరకుండా మరమ్మత్తులు చేపడుతామని దీనిపై కమిషనర్ తోను సంప్రదిస్తానని వారు తెలియజేశారు.

చెరువును తలపిస్తున్న క్రీడా ప్రాంగణం

నల్లకుంటను కాపాడండి

కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేసిన ప్రజాసంఘాల ఐక్యవేదిక సభ్యులు

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ప్రజాసంఘాల సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగులు

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: నల్లకుంటతో పాటు ఇతర చెరువు, కుంటలను వాగును కాపాడాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో కలెక్టర్ విజయేంద్రబోయికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నా పలువురు నాయకులు మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల పేరుతో దృష్టిలో పెట్టుకొని హైడ్రాను తీసుకువచ్చి ఎఫ్‌టిఎల్, శికం, బఫర్ జోన్‌లో ఉన్నటువంటి అక్రమ కట్టడాలను కూల్చివేస్తుంటే, జడ్చర్ల చుట్టు పక్కల ప్రాంతాలలో సుప్రీంకోర్టు, హైకోర్టు వంటివి కబ్జాలు పాల్పడవద్దని చెప్పిన కబ్జాదారుల తీరు మారడం లేదని యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నల్లకుంటలో అక్రమంగా ప్రహరీగోడ 60,70 సంవత్సరాలు నాడు నిర్మించిన సమాధులు సైతం తొలగించారని పేర్కొన్నారు. జడ్చర్ల ఊరకుంటలో ఇండెన్ గ్యాస్ గోడౌన్, అనాథ శరణాలయం, బురెడ్డిపల్లి శివవారులో మురగవానికుంట, బొప్పాస్‌కుంట, గోధుమకుంటలో కూడా అక్రమాలు జరుగుతున్నాయని కలెక్టర్ వీటిపై దృష్టి సారించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులకు సూచనలిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తెలుగు సత్తయ్య, జాతీయ కార్మిక నాయకుడు ఎండి చాంద్‌ఖాన్, రిటైర్డ్ ఉద్యోగస్తుల అధ్యక్షులు నయీముద్దిన్, ఇంజనీర్ నరసింహులు, ఉదయమిత్ర, ఎన్. యాదగిరి, సామాజికవేత్త అనిల్‌కుమార్, బాలు పాల్గొన్నారు.

జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న చైర్మన్

వైస్ చైర్మన్ డైరక్టర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.. మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరక్టర్లుగా ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు

జోగులాంబ అమ్మ అమ్మవారి ఆలయ

సన్నిధిలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు

ఇటిక్యాల సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: అల్లంపూర్ నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవోను విడుదల చేసింది. సోమవారం అలంపూర్ మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ కుమార్ 12 మంది డైరెక్టర్లు అలాగే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మండలాల పార్టీ అధ్యక్షులు కలసి అల్లంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో పురంధరీ కుమార్. ప్రధాన అర్చకులు స్వాగతం పలికి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను పంపిణీ చేసి అందజేశారు. అనంతరం వారు సమావేశమై చర్చించి ఈనెల 13 వ తేదీన శుక్రవారం అల్లంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో చైర్మన్ వైస్ చైర్మన్ 12 మంది డైరెక్టర్లుగా పదవి ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం చేపట్టేందుకు వారు నిర్ణయించారు. ప్రయాణ స్వీకార కార్యక్రమానికి అలంపూర్ నియోజకవర్గం లోని 8 మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలించాలని నాయకులంతా నిర్ణయించారు.

పంటలకు, ఇండ్లకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి : సిపిఐ డిమాండ్

విలేకరులతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు ఫయాజ్

వీపనగండ్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు ఇండ్ల నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే నష్టపోయిన ప్రతి లబ్ధిదారునికి నష్టపరిహారం తక్షణమే అందించాలని సిపిఐ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ అన్నారు. వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామంలో సోమవారం నాడు విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాలకు వరినాట్లు కొట్టుకుపోయి, ఇండ్లు కూలిపోయి, రోడ్లు కుంటలు తెగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం పంటలు, ఇండ్లు, ఆస్తుల నష్టం గురించి ఇప్పటికి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన వారికి తక్షణ సహాయం ఇంతవరకు అందించలేదన్నారు. 33 శాతం పంట నష్టపోతేనే నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వం పెట్టిన నిబంధన సడలించాలన్నారు. నష్టపోయిన ప్రతి గుంట పొలానికి పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ. 25000 నష్టపరిహారం ఇవ్వాలని, కూలిన ఇంటికి తక్షణ సహాయంగా రూ. 25000 ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. తెగిపోయిన రోడ్లు, భీమా , కే ఎల్ ఐ కాలువలు మరమ్మత్తు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పాక్షికంగా మాత్రమే అమలు చేసిందన్నారు. నెలకు 2500 కోసం మహిళలు ఎదురుచూస్తున్నారన్నారు.. 200 యూనిట్ల విద్యుత్తుకు బిల్లు చాలా మందికి మాఫీ కాలేదన్నారు. చాలామంది రైతులు రుణమాఫీ కాక బ్యాంకులు, సింగిల్ విండోల చుట్టూ తిరుగుతున్నారని, వెంటనే పరిష్కరించాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోగ్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, వంక గోపాల్, బొల్లారం గ్రామ శాఖ కార్యదర్శి చలమారెడ్డి, మండల కమిటీ సభ్యుడు ఎం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వినతి..

ఈజీఎస్ జిల్లా అధికారికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూర్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ కూలీలసమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈజిఎఫ్ జిల్లా అధికారి నరేందర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సోమవారం జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల్లో భాగంగా జిల్లా అధికారిని కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించినట్లుగా ఆయన వివరించారు. మఖ్తల్ నియోజకవర్గంలో సామాజిక తనిఖీలు పలు అక్రమాలు చోటుచేసుకుంటున్నప్పటికి విషయాలు గుర్తించినప్పటికి బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఏ మాత్రం శ్రద్ధ కనబరచడం లేదని ఆయన ఆరోపించారు. ఉపాధి కూలీలు జాబ్ కార్డ్స్ లో పేర్లు లేని వాళ్లను కూడా అనేక ప్రదేశాలలో పని కొనసాగిస్తూ ఫీల్డ్ అసిస్టేంట్లు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. డబుల్ జాబ్ కార్డ్స్ ని వెంటనే రద్దు చేయాలని తపాలా కార్యాలయాలలో ఖాతా తెరిచేందుకు ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని పరిష్కరించేందకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకంలో కొనసాగుతున్న మొక్కల పెంపకంలో పలు అక్రమాలు చోటు చేసుకున్నప్పటికి నివారణ చర్యలు చేపట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్‌తో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మత్తు చేయాలంటూ సిపిఎం వినూత్న నిరసన..!

రామన్ పాడు వద్ద బురదలో నిలబడి

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

ఆత్మకూర్ సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: ఆత్మకూరు నుండి కొత్తకోట వెళ్లేందుకు రామన్పాడు మీదుగా బురదమయంగా తయారైన రోడ్డు మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలంటే సిపిఎం ఆధ్వర్యంలో వినూత్న పద్ధతిలో నిరసన చేపట్టారు సోమవారం రోజు సిపిఎం అనుబంధ సంఘమైన వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రామన్పాడ్ రహదారి వద్ద బురదలో నిలబడి వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ రాజు మాట్లాడుతూ ఆత్మకూరు నుండి కొత్తకోటకు వెళ్లేందుకు తాత్కాలిక రహదారి ఉన్నప్పటికీ రహదారి మొత్తం బురదమయంగా తయారు కావడంతో ద్విచక్ర వాహనదారులు సైతం పలు ప్రమాదాలకు గురువుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఆత్మకూరు నుండి కొత్తకోటకు వెళ్లేందుకు రామన్ పాడు మీదుగా వెళ్లాలంటే 15 కిలోమీటర్ల దూరం ప్రయాణించవలసి ఉండగా దాదాపు రెండు గంటల సమయం వృధా అవుతుందని అంతేకాకుండా నాలుగు చక్రాల వాహనాలు వెళ్లేందుకు తీవ్ర అంతరాయం ఏర్పడడమే కాకుండా ద్విచక్ర వాహనదారులకు సైతం బురదమయంగా తయారై అద్వాన పరిస్థితికి చేరుకుందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. గడచిన 15 రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రహదారికి మరమ్మతులు చేపట్టకుండా అటు అధికారులు గానీ ఇటు ప్రజా ప్రతినిధులు గాని నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రోడ్లు భవన శాఖ అధికారులు కానీ తక్షణమే స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలకు సౌకర్యం కల్పించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు వునుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అజయ్ దేవన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి సేవలపై ప్రచారం

ఆర్టీసి సేవలను వివరిస్తున్న చాంద్‌పాషా

మాగనూరు, సెప్టెంబరు09 ప్రభాతవార్త : తెలంగాణ ఆర్టీసి సంస్థ చేపడుతున్న పలు పథకాలపై విలేజ్ బస్ ఆఫీసర్ చాంద్ పాషా సోమవారం మండల కేంద్రంలో ప్రచారం చేశారు. స్థానిక గణేష్ మండపాలవద్ద ఆర్టీసికి సంబంధించిన బ్యానర్ ఏర్పాటు చేశారు. అనంతరం స్థానికులతో ఆర్టీసిసంస్థ చేపడుతున్న పథకాల గురించి వివరించారు. శుభకార్యాలకు ఆర్టీసి బస్సును విని యోగించుకోవాలన్నారు. అలాగే పలురూట్లలో బస్సులకోసం వేచి చూడకుండా గమ్యం యాప్‌ను ఉపయోగిం చుకోవాలని అన్నారు.

దేవరకద్రలో భక్తులకు అన్నప్రసాద వితరణ

భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న నిర్వాహకులు

దేవరకద్ర, సెప్టెంబరు 09 ప్రభాతవార్త : దేవరకద్రలోని శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానంలో సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానంలో ప్రతి సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మహ్మదాబాద్‌కు చెందిన గద్దె రాజేష్ కుటుంబ సభ్యులు భక్తులకు ఈ అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పూజారులు తదితరులు పాల్గొన్నారు

కోయిల్‌సాగర్‌లో 32.3 ఫీట్లకు తగ్గిన నీటిమట్టం

దేవరకద్ర, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: జిల్లాలోని భారీనీటి పారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో సోమవారం నీటిమట్టం తగ్గింది. దీంతో కేవలం ప్రాజెక్టు నుండి మూడు షట్టర్లను ఫీటు మేర తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే కోయిలకొండ, అంకిళ్లవాగుల ఉధృతి తగ్గడంతో నీరు అంతగా ప్రాజెక్టులోకి వచ్చి చేరలేదు. సోమవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 32.3 ఫీట్లకు తగ్గింది. ప్రాజెక్టులో పోటీ పూర్తి నీటి నిల్వ స్తోమత 32.5 ఫీట్లు.

బిజెపి సభ్యత్వ నమోదులో పాల్గొన్న ప్రశాంత్‌రెడ్డి

మాట్లాడుతున్న కొండా ప్రశాంత్‌రెడ్డి

దేవరకద్ర, సెప్టెంబరు 09 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్‌లో సోమవారం జరిగిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ ఆ పార్టీ ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపి డికె అరుణమ్మ, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డితో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, సెప్టెంబరు 09 ప్రభాతవార్త : దేవరకద్ర మండలం బస్వాయపల్లిలో మృతి చెందిన శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. బస్వాయపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బస్వాయపల్లి గ్రామానికి వెళ్లి మృతుడికి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, మండలపార్టీ మాజీఅధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, నాయకులు నరెందర్‌రెడ్డి, తిరుపతయ్య, మొగులయ్య పాల్గొన్నారు.

రైతుల నుంచి ధరఖాస్తుల స్వీకరణ

ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి



కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పీయూ అధ్యాపకులు

భూత్పూర్, సెప్టెంబర్9, ప్రభాతవార్త: తెలంగాణ సాహితీవేత్త, తన రచనలతో తెలంగాణోద్యమంలో కీలకపాత్ర పోషించిన తెలంగాణ కవి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, కీర్తిశేషులు స్వర్గీయ కాళోజీ నారాయణరావు 110వ జయంతి సందర్భంగా సోమవారం పలు విద్యాలయాలు, కార్యాలయాలలో కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ పరిధి లోని మూడోవార్డు వాల్యాతండా పీఎస్‌లో ఉపాధ్యాయుడు, జిల్లా కవన వేధిక అధ్యక్షుడు రవిచంచలతో పాటు మండలంలోని అన్నాసాగర్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మరో యువకవి గుముడాల చక్రవర్తిగౌడ్ తరగతి గదుల్లో నల్లబల్లాలపై కాళోజి నారాయణరావు బొమ్మలు గీసి విద్యార్థులకు కాళోజి నారాయణరావు రచనలు ఆయన సాహిత్యంపై అవగాహన కల్పించారు.

జడ్చర్ల, సెప్టెంబర్09, ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయంలో ప్రజా కవి, పద్మవిభూషణ్ కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీయూ తెలుగు శాఖ ఆధ్వర్యంలో శాఖ అధ్యక్షురాలు సంధ్యారాణి ఆధ్వర్యంలో కాళోజీ జీవితం ఆదర్శమని, దేశానికి అంకితం చేశారని కాళోజీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవీందర్‌గౌడ్, జె తిరుపతయ్య పాల్గొన్నారు.

ఇటిక్యాల సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణరావు 110 వ జయంతి సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నరేందర్ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావుచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నరేందర్ మాట్లాడుతూ, సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసిన గొప్ప వ్యక్తి అని, కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విశేషమని అన్నారు. కాళోజీ తెలుగు భాషా ప్రజల అవసరాల కోసం పాటుపడిన వ్యక్తి అని తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తిని నింపారని అన్నారు. కాళోజీ స్ఫూర్తితెలంగాణ సాంస్కృతిక ఉద్యమానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది, అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా, సాహిత్య సేవా దిశగా సాగిందన్నారు. కాళోజినీ స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఆర్ఐబీమ్ సెన్‌రావు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవ బెటాలియన్‌లో: మండల పరిధిలోని 10వ బెటాలియన్ లో అడిషనల్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు 110వ జయంతిని జరుపుకు బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొని కాలోజీ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం అడిషనల్ కమాండెంట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కవులలో కాళోజీ ప్రముఖులు తన యొక్క కవితలతో తెలంగాణ ప్రజలకు ప్రభావితం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడానికి ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఎంతో కృషి చేశారు. ఎలాంటి సందర్భంలోనూ ఏ పదువులకు గాని, ఎలాంటి వ్యామోహాలకు గాని లొంగని తత్వం కాళోజి సొంతం అన్నారు. ప్రజల గొడవను తన గొడవ గా భావించి పోరాడిని మహా శాలి అందుకనే తెలంగాణ ప్రభుత్వంఆమహనీయుని పుట్టిన రోజును తెలంగాణ రాష్ట్ర మాండలిక భాష దినోత్సవంగా జరుపుకుటుంద అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ లు చౌహాన్ శ్రీనివాసరావు, ఆర్ఐలు రాజారావు, గోపాల్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవం కాళోజీ జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాంరెడ్డి, కళాశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఇంగ్లీష్ వ్యామోహంలో పడి తెలుగు భాషను మరిచిపోవద్దన్నారు. కాళోజీ నారాయణరావు చేసిన కృషిని మరువలేమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు సదానందంగౌడ్, మల్లేష్, రాజేష్, భీమేష్, రమాకాంత్, బాలరాజ్, శ్రీనివాస్, మల్లిఖార్జున్, జుబేర్, మహబూబ్ అలీ, బిల్కీస్, లక్ష్మయ్య, నర్సింహ్మలు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



విద్యార్థులకు కాళోజీ బొమ్మగీసి వివరిస్తున్న ఉపాధ్యాయులు రవి చంచల, గుముడాల చక్రవర్తిగౌడ్

కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

వెల్దండ, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త: వెల్దండ మండలం గుండాల సమీపంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడటంలో కాళోజి ముఖ్య పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన్, భాస్కర్, సుధీర్, అరుణ్, ధర్మేందర్, చంద్రబాబు, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

ఖిల్లాఘణపురం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తహశీల్దార్ పాండు నాయక్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాడు తెలంగాణ సాయుధ పోరాటం నుండి తెలంగాణ ఏర్పాటుకు తన కవిత్వంలో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన మహాకవి కాళోజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ పరమేష్ సీనియర్ అసిస్టేంట్ కురుమూర్తి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

పెబ్బేర్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: పెబ్బేర్ నందు తెలుగు భాష దినోత్సవం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ప్రజలను తన రచనల ద్వారా కవితల ద్వారా, సాహిత్య వ్యాసాల ద్వారా కాళోజీ నారాయణరావు చేసిన కృషి గురించి, తెలుగు భాష యొక్క ప్రావీణ్యతను, గొప్పతనాన్ని, విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ భద్రాసేన్, అధ్యాపకులు వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, భద్రాసేన్ ఓబుల్ రెడ్డి, కృష్ణకుమారి, హనుమంతు రెడ్డి, కృష్ణయ్య, జ్ఞానేశ్వర్, నవీన్ కుమార్, రవీందర్, జహగిరి హుస్సేన్, వెంకటలక్ష్మీ, శిల్పా, కర్ణాకర్, విమాలాదేవి, వెంకటేష్, వెంకటరాములువేణు, కళాశాలసిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సాగాపురంలో: సాగాపురం గ్రామం నందు తెలుగు భాష దినోత్సవం ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది, ఒక్క సిరా చుక్క లక్షల మొదళ్లను కదిలించగలరని నిరూపించిన కవి కాళోజీ నారాయణరావు జన్మదినం సందర్భంగా తెలుగు పండితులు బాలపల విజయకుమార్‌కు ఉపాధ్యాయ బృందం శాలువా పూలదండతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు మల్లికార్జున్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో విజయ్ కుమార్, జయ ప్రకాష్, రాధా, లక్ష్మి, శ్రీనివాసులు విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాల, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్, ఉపాధ్యాయ బృందం కలిసి కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బషీద్ అహ్మద్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తన కవిత్వాల ద్వారా ఎంతో మందిని మేలుకొల్పారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండయ్య, శంకరయ్య, పురుషోత్తం, నరసింహ, శేఖర్, యాదమ్మ, మహేశ్వరి, సుజాత, శశికళ, కవితారాణి, రామచంద్రం, ధరసింగ్, వసంత్‌కుమార్ యాదవ్, షమీం, ఫర్జానా రహీమ పాల్గొన్నారు.

దేవరకద్ర, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: ప్రజాకవి కాళోజీ నారాయణరావు తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడని జూనియర్ రెడ్‌క్రాస్ కో ఆర్డినేటర్ అశ్విని చంద్రశేఖర్ అన్నారు. ప్రజాకవి, స్వాతంత్ర్య సమర యోధులు, తెలంగాణ ఉద్యమకారులు కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు సోమవారం దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం బాసిద్ అధ్యక్షతన జరిగిన సభలో అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ భాషకు కాళోజీ అందించిన సేవలు అమోఘమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాలలో విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాలహెచ్ఎంబాసిద్, ఉపాధ్యాయులు ఎ. చంద్రశేఖర్, బి. విజయలక్ష్మి, విద్యావాలంటీర్‌వెంకట్రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

మక్తల్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: తెలంగాణ మాతృభాష దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షర వృక్షాన్ని చేసి విద్యార్థులు అలరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, మాతృభాష పైన ఉపన్యాసాలు ఇచ్చి ఉపాధ్యాయులను అబ్బురపరిచారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు ఉపాధ్యాయులు విని పరవశించిపోయారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్, తెలుగు పండిత్ కృష్ణవేణి, హేమకుమారి పాల్గొన్నారు.

ముగిసిన కేసీ గుప్త జయంతి వారోత్సవాలు

కల్వకుర్తి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త: వాసవీక్లబ్ అంతర్జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రసేన్ గుప్త జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని వాసవీక్లబ్ అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు జూలూరి రమేష్‌బాబును ఆయన నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించినట్లు క్లబ్ అధ్యక్షులు చిదిరె శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ సామాజిక సేవలో వాసవీక్లబ్స్ పాత్ర అమూల్యమైనదన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించిన సంస్థ వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ జిల్లా బాధ్యులు శివ జగదీశ్వర్, ఇరివెంటి రమేష్, శంకర్, గోపాల్, కల్వ ఆంజనేయులు, అశోక్, కూన సంతోష్, మాచిపెద్ది అశోక్, కొండూర్ కృష్ణయ్య, చిగుళ్లపల్లి శ్రీధర్, నరసింహులు గుప్త తదితరులు ఉన్నారు.

శానిటేషన్ సిబ్బంది నిరసన

కల్వకుర్తి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణ ప్రభుత్వాసుపత్రిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏజేన్సీ క్రింద పనిచేస్తున్న 28 మంది శానిటేషన్ సిబ్బంది విధులు బహిష్కరణ చేసి సోమవారం ఆసుపత్రి ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దాదాపుగా 6నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కుటుంబ పోషణ కూడాభారంగా మారిందనిఆవేదన వ్యక్తం చేశారు. జీతాలుఅడుగుతే విధులనుంచితొలగిస్తామని బెదిరిస్తున్నారని, వేతనాలు ఇచ్చే వరకు విధుల్లో చేరమని వారు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కొత్తకోట సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని ఆయా వార్డులో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైనా చెక్కులను సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కృషితో మంజూరైనా చెక్కులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను అందజేశామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు, మాజీ ఉపసర్పించి బోయేజ్, కో ఆప్షన్ సభ్యులు, 11వ వార్డు ఇంఛార్జ్ జెఎం మిషేక్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, పాపాయి గారి మోహన్ రెడ్డి, కదిరే సాయిలు, కదిరే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ

గద్వాలసెప్టెంబర్9 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని గంజి పేటకు చెందిన జర్నలిస్ట్ (వర్మ) సుగందర్ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఎమ్మెల్యే సతీమణి వెంట వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ మురళి, షకుర్, గంజి పేట మధు కురుమన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బస్వాయపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మృతి

దేవరకద్ర, సెప్టెంబరు09 ప్రభాతవార్త: మండలంలోని బస్వాయ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు శ్రీనివాసరెడ్డి ఆదివారం రాత్రి మృతి చెందారు. శ్రీనివా స్‌రెడ్డి గతకొన్ని రోజులుగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో చికిత్స నిమిత్తం ఆయనను హైదరాబాద్‌లోని ఓఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాస్‌రెడ్డి తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన పార్థివదేహాన్ని సోమవారం తెల్లవారు జామునస్వగ్రామమైన బస్వాయపల్లి గ్రామానికి తీసుకు వచ్చారు. అందరితో కలిసి మెలిసి ఉండే శ్రీనివాసరెడ్డి మృతి చెందడంతో మృతుడి స్వగ్రామమైన బస్వాయపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న చాలా మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు మృతుని స్వగ్రామమైన బస్వాయపల్లి గ్రామానికి వచ్చిమృతుడికి నివాళులర్పిచారు. మృతుడు శ్రీనివాస్‌రెడ్డి అంత్యక్రియలను మంగళవారం ఆయన స్వగ్రామమైన బస్వాయిపల్లిలో నిర్వహించనున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రాజాపూర్, సెప్టెంబరు09 ప్రభాతవార్త: రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పూల వ్యాపారం చేసే అలీ (30) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. గత వారం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అలీని చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేసిన ప్పటికి మృత్యు వెంటాడింది కుల మతాలకతీతంగా అందరి తో కలుపుగోలుగా ఉంటూగ్రామ ప్రజలతో మంచిపేరు సంపాదించుకున్నఅలీమృతి జీర్ణించుకోలేకపోతున్నామని అతని స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు. అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని రాజపూర్ గ్రామ ప్రజలు, స్నేహితులు కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా పకీరయ్య యాదవ్

చిన్నంబావి, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న చిన్నంబావిమండలం లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన పకీరయ్యాయాదవ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు. గత 12 సంవత్సరాల ఉపాధ్యాయవృత్తిలో, రెండేళ్లుగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా విధుల్లో తనకుఉత్తమ ఉపాధ్యాయఅవార్డు పొందడంతో ఆనందం వ్యక్తంచేశారు. సుదూర ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నతనసొంత గడ్డకులక్ష్మీపల్లి గ్రామానికి గుర్తింపు తీసుకురావాలనే తన కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.

బిజెపి సభ్యత్వానికి అపూర్వ స్పందన

నారాయణపేట టౌన్, సెప్టెంబరు09 ప్రభాతవార్త: బిజెపిలో చేరేందుకు అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహం చూపుతున్నారని సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తున్నదని పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య అన్నారు. సోమవారం ఆన్‌లైన్ బిజెపి సభ్యత్వాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ సాకారం కావాలంటే బిజెపి పటిష్టంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వం పొంది దేశానికి ప్రధాని నరేంద్రమోడీకి వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 30 శాతం బిజెపి అండగా నిలబడ్డారని అన్నారు. బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్‌రాములు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డిపల్లి రాము, గోపాల్‌యాదవ్, ప్రకాష్ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన జిల్లా ఎస్పీ

నారాయణపేట టౌన్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: పేట ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూజలు నిర్వహించి అనంతరం పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐలు శివశంకర్, రామ్‌లాల్, ఆర్ఐ నరసింహ, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్, ఎస్‌బి, డిసిఆర్‌బి, డిపిఓ స్టాఫ్, హోంగార్డ్స్, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

గాలింపు చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

రాజాపూర్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు వాగులో పడి గల్లంతైన మాడెమోని చెన్నమ్మ మృతదేహం కోసం రెస్క్యూ టీమ్ ఆధ్వర్యంలో చేపట్టిన గాలింపు చర్యల్లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సోమవారం పాల్గొన్నారు. రాజాపూర్ మండలంలోని గుండ్లపోట్లపల్లి గ్రామానికి చెందిన మాడెమోని చెన్నమ్మ (55) మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు గ్రామ శివారులోని దుందుబి నది (వాగు)లో పడింది. విషయం తెలుసుకున్న రెస్క్యూ ఆపరేషన్ టీమ్ వాళ్లు గత మూడు రోజుల నుంచి ఆమె మృతదేహం కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి రెస్క్యూ ఆపరేషన్ వాళ్లతో కలిసి దుందుబి నది (వాగు)లో మృతదేహం కోసం గాలించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఓ సామాన్య మహిళ కోసం ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి వచ్చి గాలింపు చర్యల్లో పాల్గొనడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

గాలింపు చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కాలుష్యం వదిలే పరిశ్రమలపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

రాజాపూర్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: రైతుల పొలాలోకి వర్షపు నీటి సాకుతో కాలుష్యపు జలాలను వదులుతున్నారని మండల పరిధిలోని రాయపల్లి గ్రామానికి చెందిన రైతులు మాధవిలత విఠలయ్యగౌడ్, రాజుగౌడ్ కురువ కృష్ణయ్య, వెంకట్‌రాములు తదితర రైతులు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తమ గోడును వెల్లబోసుకున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి పోలేపల్లి సెజ్‌లోని యాంనెల్ శిల్ప అరబిందో ఎవరితో తదితర ఫార్మా పరిశ్రమల నుండి విపరీతంగా కాలుష్యపు జలాలను వదులుతుండడంతో తమ మూగజీవాలు నీటిని తాగి రోగాల బారిన పడుతున్నాయని అంతే కాకుండా వ్యవసాయ బోర్లు సైతం కాలుష్యం అయ్యాయని వారు ఫిర్యాదులో ఇంతవరకు ఎన్నో పర్యాయాలు సంబంధిత పిసిబి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కొన్ని యాంనెల్ ఎవటోజెన్ శిల్ప పరిశ్రమలు రైతుల పొలాల్లోకి కాలుష్యపు జలాలను వదులుతుండడంతో అప్పటి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ రవిందర్‌రెడ్డి, పరిశ్రమలకు క్లోజర్ ఆర్డర్స్ ఇచ్చిన తమకు అన్యాయం చేశారని అయితే అప్పట్లో కొందరు రాజకీయ నాయకుల పలుకుబడితో తిరిగి పరిశ్రమలు మళ్లీ ప్రారంభించి యధావిధిగా రైతులు తమ పొలాల్లోకి గతకొన్ని రోజుల నుండి వదులుతున్నారని ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ పరిశ్రమల నుండి కాలుష్యపు జలాలను రైతుల పొలాలు పొలాల్లోకి వదలడంతో టిఎస్ఐసి నిర్మించిన ప్రహరీగోడ సైతం కూలిపోయిందని వారు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

పిజి రెండో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

పియూ జేఏసీ ఛైర్మన్ బత్తిని రాము

మహబూబ్‌నగర్, సెప్టెంబరు09 ప్రభాతవార్త: పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని ఈనెల 11న జరగవలసిన పిజి రెండో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా. రాజకుమార్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బత్తిని రాము మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిహెచ్‌డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత కోసం నిర్వహించే టిఎస్ సెట్‌ను 11న నిర్వహిస్తున్నారని, అదేరోజు పిజి రెండో సెమిస్టర్ విద్యార్థులకు పరీక్ష ఉన్నందున ఏకకాలంలో రెండు పరీక్షలకు విద్యార్థులు హాజరు కాలేరని యూనివర్సిటీ పరిధిలో జరిగే పరీక్షను వాయిదా వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ పియు అధ్యక్షుడు సురెందర్, బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిదాస్, విద్యార్థి నాయకులుకిందిగేరివెంకట్, అశోక్‌రెడ్డి, రమేష్, బాలకృష్ణ, పద్మ పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న బత్తిని రాము, జేఏసీ సభ్యులు

కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన ఇర్ఫాన్ అలీ

చిన్నంబావవి, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో వివేకానంద ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 14,15 తేదీల్లో జరిగే అంతర్‌జిల్లా, రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు ఉమ్మడి మహబూబ్ నగర్ జ

సాగునీరందించాలనదే లక్ష్యం

◆ నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

నారాయణపేట టౌన్,సెప్టెంబరు 09 ప్రభాతవార్త: ఈ ప్రాంతానికి సాగునీరందించాలనే లక్ష్యమే జిఓ 69 అమలు అని ఎమ్మెల్యే పర్ణికరెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో భగవాన్ బలరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పర్ణికరెడ్డి హాజరై మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంఘ్ పటిష్టంగా ఉండి రైతన్నకు అండగా ఉండాలనిఅన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు రావాలని 30 సంవత్సరాల పోరాట ఫలంగా తన తాత చిట్టెం నర్సిరెడ్డిఆశ మేరకు ఈప్రాంతానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రితో పలుమార్లు మాట్లాడి 69 జిఓను అమలు చేయడం జరిగిందన్నారు. రైతుల ప్రధాన అంశాన్ని తీర్చడం జరిగిందన్నారు. రైతుల ప్రధాన అంశాన్ని తీర్చడం జరిగిందన్నారు. టెండర్లు కూడా రావడం జరిగిందని తొందరలో సాగునీరు చూసే భాగ్యం కలుగుతుందన్నారు. మేము రైతు పక్షపాతిని రైతుల కొరకు ఎన్ని కష్టాలైనా రైతు సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. ఈ ప్రాంత రైతుల కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని కోరుతున్నామన్నారు. వ్యవసాయ అధికారులు ఈ సమస్యలు వచ్చిన అందుబాటులో ఉండాలన్నారు. త్వరలో వ్యవసాయశాఖ నుండి ఇంటింటికి వచ్చి రుణమాఫీ రానివారికి ఫిర్యాదులు స్వీకరించడం రాత పూర్వకంగా దరఖాస్తు తీసుకోవడం జరిగిందని ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంత ఈ ప్రాంత రైతులు ఎంతో కష్టాలతో వ్యవసాయం చేస్తున్నారన్నారు. అనంతరం బికెఎస్ రాష్ట్ర నాయకులు ఇంకోబా మాట్లాడుతూ రైతులకు ఎన్ని సమస్యలుఉన్న అండగా ఉండి భారతీయ కిసాన్ సంఘ్ వెన్నంటూ ఉండి ఫిర్యాదులను స్వీకరించి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ప్రభుత్వం తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు. అంతకు ముందు మొదట బలరాముని పూజ కార్యక్రమం ప్రారంభించి నాగలిపూజా, గోమాతపూజ, భూమాత పూజ, గంగపూజ, భారత్ మాతపూజ నిర్వహించి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి ప్రభాకర్ రావు, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, మార్కెటింగ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్, గందె చంద్రకాంత్, మాజీ మార్కెట్ ఛైర్మన్ బండి వేణుగోపాల్, మాజీ మార్కెట్ ఛైర్మన్ సుధాకర్, ఆర్ఎస్ఎస్ నాయకులు అయ్యప్పస్వామి, దేవాలయ కమిటి నాయకులు కాకర్ల భీమయ్య, బికెఎస్ నాయకులు, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, ఉపాధ్యక్షులు శాసమూల బాలప్ప రంగారెడ్డి, కోశాధికారి శరణమయ్యప్పస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రభువు, బికెస్ మండల నాయకులు ఆకుల వెంకటప్ప, మిస్కిన్, మండల అధ్యక్షులు లాలప్ప, ఉట్కూర్, మండల అధ్యక్షుడు అవసరం పల్లి ప్రవీణ్, మహిపాల్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, ఆంజనేయ, లక్ష్మి నారాయణ, బాలచందర్‌రెడ్డి, మహిపాల్, భూపాల్ యాదవ్‌తో పాటు వివిధ పార్టీ నాయకులు టిడిపి అధ్యక్షులు గోపాల్‌యాదవ్, ముష్టిపల్లిరాంరెడ్డి, బాపనపల్లి రాము, నర్సింలు, బసప్ప, శివప్ప, బాపనపల్లి శ్రీను, శ్రీనివాస్, లింగప్ప, సింగారం నరసింహులు, అప్పిరెడ్డిపల్లి నర్సింలు, శాసనపల్లి శ్రీనివాస్ భగవంతు, గొడుగు వెంకటేష్, వాసిరెడ్డి జంగిటి మల్లు జంగిటి శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

పాఠశాలల పర్యవేక్షణ నిర్వహించాలి

◆ ఒక్క సెలవు తీసుకుని ఉపాధ్యాయులకు సన్మానిస్తాం ◆ మహబూబ్‌నగర్ డిఇఓ రవిందర్

మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 09 ప్రభాత వార్త: క్షేత్రస్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వారానికి రెండు లేదా మూడు రోజులు పాఠశాలల పర్యవేక్షణ కొరకు కేటాయించాలని, మానిటరింగ్ పక్కాగా నిర్వహించాలని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారులకు మండల కాంప్లెక్స్ నోడల్ అధికారులకు మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో బోధనా అభ్యసన కృత్యాలు సక్రమంగా జరిగేటట్లు విద్యార్థులందరికి కనీస అభ్యసన సామర్థ్యాలు ఆశించిన అభ్యసన ఫలితాలు వచ్చేటట్లు కృషి చేయాల్సిన బాధ్యత మానిటరింగ్ అధికారులదే అన్నారు. ఉపాధ్యాయులతో స్నేహపూర్వక వాతావరణంలో మానిటరింగ్ చేస్తూ సరైన మార్గదర్శనం చేసేలాఉండాలని సూచించారు. మానిటరింగ్ వివరాలను తెలంగాణ ఎడ్యుకేషనల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజర య్యే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ఇవ్వాలని సూచించారు. తన విధి నిర్వహణలో ఎలాంటి

సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రవిందర్

సెలవులను వాడుకొని ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా సన్మానం చేస్తానని డీఈఓ తెలిపారు. పాఠశాలల పర్యవేక్షణ పాఠశాలలో ప్రార్థన సమయము నుండి ప్రారంభమై పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్లు వేస్ట్ మేనేజ్‌మెంట్ వన మహోత్సవం లాంటి అంశాలతో పాటు తరగతి గదిలో బోధనా అభ్యసన కృత్యాలు కార్యాలయంలోని రికార్డుల తనిఖీ విద్యార్థుల హాజరు వివిధ రకాల పరీక్షల ఫలితాలు ఉపాధ్యాయుల సమీక్ష సమావేశాలు తల్లిదండ్రుల సమావేశాలు అన్నింటిని చేస్తూ సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సిఎంఓ బాలుయాదవ్ బైకాని, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తాం

మహ్మదాబాద్,సెప్టెంబరు 09 ప్రభాతవార్త : మండల కేంద్రంలో నిత్యం పారిశుద్ధ్య పనులు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 12 నెలల నుండి జీతాలు రావడం లేదని దీనివల్ల గ్రామ పంచాయతీలో పనిచేస్తే రెక్కాడి తేగాని డొక్కాడని 15 మంది కార్మికుల కుటుంబాలు ఈ రోజు తినడానికి తిండి లేక రోడ్డున పడ్డాయి. మా పరిస్థితిని చూసి ఆదుకునే నాథుడే లేకపాయె. ఈ మధ్యనే అన్ని గ్రామ పంచాయతీలకు కార్మికుల జీతాలు విడుదలయ్యాయి. ఒక్క మహ్మదాబాద్ గ్రామ పంచాయతీలో పనిచేసేకార్మికులకు మాత్రం ఇప్పటి వరకు జీతాలు రాలేదు. రూ.11 లక్షల చెక్కు డిటిఓ లో వేసి దాదాపు నాలుగు నెలలు అవుతున్న ఆ చెక్ పాస్ అవకపోవడంవల్ల జీతాలుఆగిపోయాయి. ఈ విషయంలో అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న జీతాలను విడుదల చేయాలని కోరారు. లేదంటే గ్రామం లో ఎక్కడిపారి శుద్ధ్యం అక్కడే ఆపేసి తెలంగాణ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 13న పెద్దఎత్తున సమ్మె చేపడతామని హెచ్చరించారు. గ్రామంలోని పెద్దలకు వినతి పత్రం సమర్పించారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ

మహబూబ్‌నగర్,సెప్టెంబరు 09 ప్రభాతవార్త : సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల్లో, వదరల్లో సర్వస్వం కోల్పోయిన బాధితులకు విరాళాలు సేకరించారు. దాతలు ఉదారంగా ముందుకు వచ్చి రూ.12,500 విరాళాలుగా అందజేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తోచిన విధంగా విరాళాలు అందజేయాలని కోరారు. వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ అండ్ ఛైర్మన్ వెంకటరెడ్డి రూ.2 వేలు, మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ మణిదీప్, రూ.2 వేలు, శాన్వి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. వాసువైతన్య రూ. 2 వేలు, శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎండి మధుసూదన్‌రెడ్డి రూ. 2వేలు అందజేశారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. 10, 11 తేదీల్లో కూడా సిఐటియు కార్యకర్తలు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో విరాళాలుసేకరించాలని, సేకరించిన విరాళాలను రాష్ట్ర కమిటికి పంపించాలని కోరారు. విరాళాల సేకరణలో చంద్రకాంత్, రాజ్‌కుమార్ విరాళాల సేకరణలో చంద్రకాంత్, రాజ్‌కుమార్, వెంకటయ్య, జహంగీర్, విష్ణు పాల్గొన్నారు.

న్యాయవాదులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం

వనపర్తి టౌన్ సెప్టెంబర్9 ప్రభాతవార్త: వనపర్తి కోర్టు న్యాయవాదులతో సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన గణపతికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం వివిధ సమస్యలపై బార్ అసోసియేషన్ మందిరంలో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన పలు అంశాలపై వారు చర్చించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

టౌన్ ప్లానర్‌పై చర్యలు తీసుకోవాలి

అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

వనపర్తి టౌన్ సెప్టెంబర్9 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని లే ఔట్లు, బిల్డింగ్ పర్మిషన్‌లలో అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ చేయాలని, అలాగే ప్రధాన జలాశయాల వాగులు కబ్జాకు గురయ్యాయి వాటిని సంరక్షించాలని, ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి అచలపక్ష ఐక్య వేదిక వినతి ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, రాజనగరం రోడ్డులో ఉన్న భూమిపై తక్కువకు పర్మిషన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. అక్కడ మున్సిపాలిటీకి 28 లక్షలు రావలసిన రాబడిని ఎనిమిది లక్షలు గా కుదించి టౌన్ ప్లానర్‌పై ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఒక్క టౌన్ ప్లానర్ వనపర్తిలో ఐదు కోట్ల వరకు మున్సిపాలిటీ కి నష్టం చేకూరుస్తే మిగతా టౌన్ ప్లానర్లు ఎంత నష్టం చేసి ఉంటారు. ఒక్క సారి ఆలోచించండి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన ప్లానర్లపై ఎంక్వయిరీ చేసి ప్రభుత్వపరంగా విజిలెన్స్ కమిటీ నేతృత్వంలో విచారం చేయాలని, అలాగే వనపర్తి తాళ్ళ చెరువు, నల్లచెరువు, మరికొంటే చెరువుల వాగులు కబ్జాకు గురి అయ్యాయి వాటిని వాటి పరిమాణాలు గుర్తించి వాటి సైజులు సరి చేయవలసిందిగా కోరుచున్నాము. అచలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. అలాంటి టౌన్ ప్లానర్ల లైసెన్స్ రద్దు చేయాలని కోరుతున్నాము. తాళ్ళ చెరువుపై ఉన్న వాగును కొద్దిమంది కబ్జా చేశారని బఫర్ జోన్ లో ఉన్న స్థలంలో కాంపౌండ్ వాల్ కట్టారని దానికి కొందరు అధికారులు సర్టిఫికేట్ ఇచ్చి వారికి మేలు చేయాలని చూశారని దానిపై విచారణ చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్‌తో పాటు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, ఎస్సీ రాష్ట్ర నాయకులు గంధం సుమన్, బీసీ నాయకులు గౌను కాడి యాదయ్య, బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

వనపర్తి టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: ప్రైవేటు పాఠశాలల కన్నా నాణ్యమైన విద్య ప్రభుత్వం కల్పిస్తుందని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు దుస్తులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...నేటి బాలలే రేపటి పౌరులు అన్నారో మహానాయకుడు అని అన్నారు. లక్ష్యాన్ని పెట్టుకుని ఆలక్ష్యసాధన కోసం పాటు పడుతూ ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని చిన్నారులకు సూచించారు. స్కూల్ ఆవరణలో పారిశుద్ధ్యం సంబంధించిన అంశాలను స్కూల్ హెడ్మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా తీసుకోని నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై తప్పుడు ప్రచారాలు వద్దు

◆ ముస్లింల భూములు, ఖబ్రస్తాన్‌లు లాక్కుంటారని అన్నది అబద్ధం

◆ కొందరు కావాలనే తప్పుడు తప్పుడు ప్రచారం

◆ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త : వక్ఫ్ బోర్డులో సవరణలపై అభిప్రాయాలు తెలుసుకునేందుకే జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసిందని, కానీ కొందరు కావాలనే కేంద్రంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సభ్యురాలు, మహబూబ్‌నగర్ ఎంపీడీకే అరుణ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాకేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కమిటీ

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

అందరి అభిప్రాయాలు తీసుకుంటుందని, కానీ ముస్లిం ల భూములు, ఖబ్రస్తాన్‌లు లాక్కుంటారని అన్నది పచ్చి అబద్ధమన్నారు. వక్ఫ్ బోర్డు లక్ష్యం నెరవేర్చేందుకే జేపీసీ కమిటీ పని చేస్తుందన్నారు. కొందరు మతం రంగు పులుముతూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఈ విషయంలో ఎవరైనా జేపీసీ ముందు వాదనలు వినిపించవచ్చని తెలిపారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు పరిధిలో సుమారు 80వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, బాధితులు వచ్చి తమకు వినతులు అందజేస్తున్నారని వివరించారు. ఇది మతపరమైన అంశం కాదని, వక్ఫ్ బోర్డు వల్ల ఏముస్లిం లాభపడ్డారో చెప్పాలన్నారు. తాము పొజిషన్‌లో ఉన్నా ప్రభుత్వం తరఫున ఏ సాయం అందడంలేదని ముస్లింలే చెబుతున్నారని వెల్లడించారు. త్వరలోనే తేదీలు ప్రకటిస్తామని తెలంగాణలోని బాధితులందరు తమ వాదనలు వినిపించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, సాహితిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో నిమజ్జన ప్రక్రియ పై సమీక్ష నిర్వహించి బాధ్యతలు అప్పగించారు. వినాయక చవితి నుండి 5,7,9,11వ రోజు నిమజ్జనం జరుగుతాయని, స్థానికంగా ఉన్న నల్ల చెరువు, రంగాపూర్‌లో ఎక్కువగా నిమజ్జనం చేస్తారు. కాబట్టి రెండు చోట్ల నిమజ్జనానికి కావల్సిన ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. రెండు భారీ క్రేన్‌లు, కొక్కెలు, విద్యుత్ సౌకర్యం, మైక్ సిస్టం, బారికేడింగ్ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ చూసుకోవాలని సూచించారు. 20 మంది గజ ఇతగాళ్లను పెట్టాల్సిందిగా మత్స్యశాఖ అధికారిని ఆదేశించారు. ఫైర్ ఇంజన్, లైవ్ జాకెట్, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఫైర్ ఆఫీసర్ ను ఆదేశించారు. వైద్య శాఖ ద్వారా 108 వాహనం, ప్రథమ చికిత్స ఏర్పాట్లు అందుబాటులో ఉండాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. విద్యుత్ దీపాలు, జనరేటర్ ఉండాలని సూచించారు. నిమజ్జనానికి మధ్యాహ్నం 12 గంటల నుండి విగ్రహాల తరలింపు ప్రారంభం అయ్యే విధంగా, శాంతి భద్రతల బాధ్యతలను పోలీస్ శాఖకు అప్పగించారు. నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరగాలని ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, అదనపు కలెక్టర్‌రెవెన్యూ యం.నగేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం మొత్తం 71 ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటంపై నిర్లక్ష్యం వహించారాదని, ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదు దారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీచుపల్లిలో గణనాధుల నిమజ్జనం

■ ఏర్పాట్లు చేపట్టిన అధికారులు

ఇటిక్యాల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: వినాయక చవితి పండుగను పురస్కరించుకోని కుల మతాలకు అతీతంగా యువత పెద్దలు పిల్లలు తేడా లేకుండా గణనాధులను ఊరురా కొలువు దీరించారు. మూడు రోజులపాటు పూజలు అందుకున్న గణనాధులను యూవత పెద్ద ఎత్తున ఊరేగింపుగా వచ్చి మండల పరిధిలోని బీచుపల్లి కృష్ణ నదిలో గణనాధులను నిమజ్జనం చేశారు. అన్ని శాఖల ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. స్థానిక మండల ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో బీచుపల్లి కృష్ణానది వద్ద నిమజ్జనం కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు పూజకు కొలువుదిన గణనాథులను 3.5.7.9.11 వ రోజులలో బీచుపల్లి కృష్ణా నదిలో పెద్ద ఎత్తున నిమజ్జనం చేస్తారు. భారీ క్రేన్లసహాయంతోనాలోని నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం మొదటి రోజు కావడంతో చిన్న చిన్న గణనాధులను యువత నిమజ్జనానికి తీసుకొచ్చారు.

వినాయక నిమజ్జనం కొరకు కుంట పరిశీలన

కల్వకుర్తి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలో ప్రజలు ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో కుంటను పరిశీలించారు. వినాయకులను నిమజ్జన చేసేందుకు పట్టణ వాసులకు ఇబ్బందులు లేకుండా కుంటను కమిషనర్ మహబూబ్ షేక్, ఏఈ షబ్బీర్ అహ్మద్, సీఐ నాగర్జున, ఎస్ఐ మాధవరెడ్డిలతో కలిసి మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

కోయిల్‌కొండ,సెప్టెంబరు 09 ప్రభాతవార్త: మండలంలోని ఇబ్రహీం నగర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న డా. కోళ్ల నర్సింలు ఉపాధ్యాయ దినోత్సవం నాడు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రవీంద్ర భారతిలో అవార్డు అందుకోవడం జరిగింది. మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో అవార్డు గ్రహీత అయిన ఇబ్రహీంనగర్ ప్రధానోపాధ్యాయులు డా. కోళ్ల నరసింహులును విద్యాశాఖ అధికారి అయిన ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిఆర్పీ శంకర్ యాదవ్, హర్షకుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ. 50 వేల విరాళం

కోయిల్‌కొండ,సెప్టెంబరు 09 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొత్లాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ శివాలయం గుడి నిర్మాణానికి గ్రామానికి చెందిన దివంగత శ్రీధర్‌రెడ్డి, మాజీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ తనయుడు వంశీధర్‌రెడ్డి గ్రామస్తుల సమక్షంలో గుడినిర్మాణానికి రూ. 50వేల విరాళంగా ఇచ్చారు. ఈయనతోపాటు గ్రామానికి చెందిన ఆర్. అపర్ణ రాజీవ్‌రెడ్డి రూ.20 వేలు గుడినిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిఆలయనిర్మాణం కొరకు విరాళాలు ఇవ్వడంతో వీరిని గ్రామస్తులు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పీజీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 09 ప్రభాతవార్త: పాలమూరు యూనివర్సిటీ పరిధిలో సోమవారం 8 పరీక్ష కేంద్రాలు గద్వాల, కొల్లాపూర్, వనపర్తి, షాద్‌నగర్, నారాయణపేట, మహబూబ్‌నగర్‌లలో పిజి సెమిస్టర్ పరీక్షలు మొదలయ్యాయి. పిజి కాలేజీ పరీక్ష కేంద్రాన్ని రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని, బార్ కోడ్‌పై వివరాలు సరిచూసుకోవాలని, చూచి రాతకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఇన్విజిలేటర్స్ అండ్‌చీఫ్ సూపరింటెండెంట్స్ సమన్వయంతో పరీక్షలను సజావుగానిర్వహించాలని అన్నారు. ఆయన వెంట పరీక్షల నియంత్రణ అధికారి డా. రాజ్‌కుమార్, చీఫ్ సూపరింటెండెంట్ డా. చంద్రకిరణ్, పరిశీలకులు డా. నాగం కుమారస్వామి ఉన్నారు.

ఎంజెపి బాలిక గురుకులానికి పర్మినెంట్ భవనం ఏర్పాటు చేయాలి

తెల్కపల్లి, సెప్టెంబరు 09 ప్రభాతవార్త: ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల గురుకుల కళాశాలకు పర్మినెంట్ ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. సోమవారం పాఠశాలను సందర్శించిన స్వేరోస్ బృందం ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 నుండి ఇప్పటివరకు సొంత భవనం లేక మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు తినడానికి డైనింగ్ హాల్స్ సరిగ్గా లేక చదువుకోవడానికి తరగతి గదులు సరిగా లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకుని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల మహిళా కళాశాలకు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా స్వేరోస్ జాయింట్ సెక్రెటరీ సంపత్‌కుమార్, కొమ్ము రాకేష్, తిల్లాపురం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

గద్వాల, సెప్టెంబర్9, ప్రభాతవార్త: ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖా స్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థల నర్సింగారావు, శ్రీనివాస్ రావు రెవెన్యూ లతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ దరఖాస్తులకు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు మొత్తం 50 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది అన్నారు. ప్రజల నుండి అందిన

ప్రజల నుండి వినతులు స్వీకరి